# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# మంచిర్యాల
# కుమ్రం భీం ఆసిఫాబాద్

సోమవారం 9 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 9, 2023

MANCHERIAL
KUMURAM BHEEM ASIFABAD






చెన్నూర్ : మార్మోగిన జై తెలంగాణ నినాదం



మందమర్రి : కేటీఆర్.. జనంతో మమేకం

- ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలతో దూసుకెళ్తున్న జననేతలు
- ఒక దఫా నియోజకవర్గాలు చుట్టేసిన డైనమిక్ లీడర్లు
- గులాబీ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపిన పర్యటనలు
- ఏకపక్షంగా మారిన ముఖచిత్రం.. డైలమాలో ప్రతిపక్షాలు..
- అభ్యర్థులు ఎవరో తెల్చుకోలేని దుస్థితిలో కాంగ్రెస్, బీజేపీలు

- కుక్కల కొట్లాటలా కాంగ్రెస్, బీజేపీలు



కల్వకుంట్ల తారకరామారావు నమస్కారం

చెన్నూర్ : అశేష జనవాహిని

తన్నీరు హరీశ్‌రావు అభివాదం

# జజ్జనకరి జనాలే..

## అమాత్యులు కేటీఆర్, హరీశ్‌రావు సభలకు బ్రహ్మరథం

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రెండు దఫాలుగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటించారు. మంచిర్యాలలోని మందమర్రి, క్యాతన్‌పల్లి బల్దియాల్లో రూ.800 కోట్లకుపైగా.. నిర్మల్ జిల్లాలో రూ.1100 కోట్లకుపైగా అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.

**బంగారు తెలంగాణ ఆశాజ్యోతులు..** భవిష్యత్ తెలంగాణ రథసారథులు.. డైనమిక్ లీడర్లు.. ఐటీ, వైద్యారోగ్యశాఖ అమాత్యులు కల్వకుంట్ల తారకరామారావు(కేటీఆర్), తన్నీరు హరీశ్‌రావుల సభలకు జనం బ్రహ్మరథం పడుతున్నారు. తాజాగా కేటీఆర్ మంచిర్యాల, నిర్మల్ జిల్లాల్లో పర్యటించగా.. హరీశ్‌రావు మంచిర్యాల, చెన్నూర్ నియోజకవర్గాలను చుట్టి వచ్చారు. ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తూ జనంతో మేమకమవుతూ జోష్ నింపారు. ఒక దఫా అన్ని నియోజకవర్గాలు చుట్టి రాగా.. గులాబీ శ్రేణుల్లో రెట్టించిన ఉత్సాహం కనిపిస్తున్నది. బీఆర్ఎస్ హయాంలో తొమ్మిదేండ్లలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ముందుకు సాగుతుండగా.. ప్రతిపక్షాలు ఏం చేయాలో తేల్చుకోలేక మిన్నకుండి పోతున్నాయి. కాంగ్రెస్, బీజేపీలు అభ్యర్థులు ఎవరో తేల్చుకోలేని దుస్థితిలో ఉండగా.. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించి ప్రచారంలో దూసుకుపోతున్నది. ప్రతిపక్ష పార్టీల్లో ఒక్కో సీటుకు పదుల సంఖ్యలో అభ్యర్థులు పోటీ పడుతుండగా.. గులాబీ బాస్ సిట్టింగులకే టికెట్ ఇచ్చి హ్యాట్రిక్‌కు పావులు కదుపుతున్నారు. ఇటీవల నిర్వహించిన రోడ్ షోలు, సభలు దిగ్విజయం కాగా.. ప్రతిపక్షాలు సతమతం అవుతున్నాయి.

- మంచిర్యాల, అక్టోబర్ 8 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

మంచిర్యాల, చెన్నూర్ నియోజకవర్గాల్లో రూ.140 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ప్రధానంగా హాజీపూర్ మండలంలోని పడ్తనపల్లిలో రూ.85 కోట్లతో నిర్మించే లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని, రూ.55 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించారు.

..మధ్యపేజీలో

## కాంగ్రెస్ పార్టీలో
# మూడు ముక్కలాట



..మధ్యపేజీలో

గణేశ్‌కు టికెట్ ఇవ్వాలని జైనూర్‌లో ఆందోళన చేస్తున్న కార్యకర్తలు

- ఆసిఫాబాద్ టికెట్ కోసం మర్సుకోల సరస్వతి, రాథోడ్ గణేశ్ తీవ్ర ప్రయత్నాలు
- ఇటీవల రిటైర్డ్ ఆర్టీవో శ్యాంనాయక్ చేరిక
- అధిష్టానం తమకంటే.. తమకే మద్దతు ఇస్తుందని ప్రచారం
- ఇటీవల జైనూర్‌లో రాథోడ్ గణేశ్ వర్గం, వాంకిడిలో సరస్వతి వర్గం పోటాపోటీగా ఆందోళనలు

**ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో** వివాదాలకు కేరాఫ్‌గా నిలిచే కాంగ్రెస్‌లో అప్పుడే మూడుముక్కలాట మొదలైంది. ఆసిఫాబాద్ నియోజకవర్గ టికెట్ కోసం ఆశావహులంతా తీవ్ర ప్రయత్నాల్లో ఉన్నారు. అధిష్టానం తమకంటే.. తమకే మద్దతు తెలుపుతుందని మర్సుకోల సరస్వతి, రాథోడ్ గణేశ్ ఎవరికి వారుగా ప్రచారం చేసుకుంటుండగా, ఇటీవల పార్టీలో చేరిన రిటైర్డ్ ఆర్టీవో శ్యాంనాయక్ సైతం తనకే ప్రాధాన్యముంటుందన్న ధీమాతో ఉన్నారు. చివరికి వర్గీయులు తమ నేతలకు టికెట్లు ఇవ్వాలని ఆందోళనలు చేస్తుండగా, అదృష్టం ఎవరిని వరిస్తుందోనన్న ఉత్కంఠ నెలకొంది.

- కుమ్రం భీం ఆసిఫాబాద్, అక్టోబర్ 8 (నమస్తే తెలంగాణ)



కాసిపేట : ముత్యంపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

# ప్రజలే నా బలం, బలగం..

- భారీ మెజార్టీతో మూడోసారి గెలిపించాలి
- ఎన్నికలప్పుడు డబ్బుల సంచులతో వచ్చే వారిని నమ్మరు
- బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

8లో..